క్లుప్తంగా

ఎన్నికలు వచ్చినప్పుడే పథకాలు

మణుగూరుటౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న హామీలు, బంధులు ఎన్నికలు వచ్చినప్పుడే ఇచ్చే మాటలు మత్రమేనని, 10 సంవత్సరాలు దాటినా దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్రూం, దళిత కుటుంబాలకు 3 ఎకరాల సాగు భూమి పంపిణీ వంటి హామీలు మరిచారని మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సమితిసింగారం పంచాయతీలోని సాయినగర్, అశోక్‌నగర్, కొమరం భీం నగర్‌లో గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ బంధు, దళిత బంధు, మైనార్టీ బంధు వంటి పథకాలు బీఆర్ఎస్ నేతలకు ఎన్నికల సమయంలోనే గుర్తొస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు కెవి.రావు, పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, వెంకట్రావ్ గౌడ్, బాజీ, టీవీ సుబ్బారెడ్డి, పాతూరి వెంకన్న, తాటి భిక్షం, మధు, మాదాడి రాజేశ్, సురేశ్, జగన్, చింతల కృష్ణ, నగేశ్, మహేశ్, దాసరి లింగయ్య, మానస, ఆదిలక్ష్మి తదితరులు ఉన్నారు.

శిక్షలు తప్పవు



మాట్లాడుతున్న సీఐ సతీష్‌కుమార్

బూర్గంపాడు: యువత జల్సాలకు అలవాటు పడి చెడు మార్గాలలో నడిస్తే శిక్షలు అనుభవించక తప్పదని షీటీమ్ ఇన్‌చార్జ్ సీఐ సతీష్‌కుమార్ హెచ్చరించారు. బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నతలక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణతో చదువులు కొనసాగించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సై రమాదేవి, ఎన్ఎస్ఎస్ పీఓ శ్రీనివాస్, అధ్యాపకులు ఎన్ఎస్ కుమార్, ముకుందం, మూర్తి, సాహితి, నరేష్, శివ, రేష్మ, లక్ష్మీదీపిక, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పెన్షనర్ల నిరసన

భద్రాచలంటౌన్: భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ ఆధ్వర్యంలో గురువారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఐఆర్ 15 శాతం ఇవ్వాలని, ప్రతి నెలా 1వ తేదీనే పెన్షన్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముందుగా పట్టణంలో భారీ మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ మంగీలాల్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కేఎస్ఎల్‌వీ ప్రసాద్, కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, ఎమ్‌వీఎస్ఎస్ నారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

అశ్వాపురం: మండల పరిధిలోని సీతారాంపురం, తుమ్మలచెరువు గ్రామ పంచాయతీల్లో రూ.65 లక్షలతో నిర్మిస్తున్న 13 సీసీ రోడ్ల నిర్మాణాలకు గురువారం జెడ్పీటీసీ సులక్షణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ వీరభద్రం, సర్పంచ్‌లు చాప ఉమాదేవి, బండ్ల సంధ్యారాణి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, ఏనుగుల సత్యనారాయణ, కోరెం రామారావు, తాటి ఈశ్వర్, ఒగ్గె కొమరయ్య, రాంబాబు, బండ్ల కాంతారావు, తాటి వెంకటేశ్వర్లు, నరేష్, జావీద్, స్థానికులు పాల్గొన్నారు.

సమ్మెకు సర్పంచ్‌ల సంఘీభావం

బూర్గంపాడు: తన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ–పంచాయతీ ఆపరేటర్లు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు పాల్వంచలోని కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన సమ్మెకు మండల సర్పంచ్‌లు గురువారం సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ పవన్, సర్పంచ్‌లు సిరిపురపు స్వప్న, భూక్యా శ్రావణి, భూక్యా దివ్యశ్రీ, కొయ్యల పుల్లారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు మహేష్, బాలయ్య, మురళి, ఉపేందర్, సురేష్, వెంకటేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

దమ్మపేట: విశ్వరూప పాదయాత్ర వాల్ పోస్టర్లను మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న అలంపూర్‌లో మందకృష్ణ మాదిగ పాదయాత్రను ప్రారంభించనున్నారని తెలిపారు. కోలికపోగు వెంకటేశ్వరరావు, కాంతారావు, ముసలయ్య, వీరయ్య, పుల్లారావు, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- రహదారులు, భవనాల నిర్మాణాలకు శ్రీకారం
- విప్ రేగా ఆధ్వర్యంలో కార్యక్రమాలు



మణుగూరురూరల్: పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న విప్ రేగా కాంతారావు

కరకగూడెం: మండలంలో గురువారం ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కొత్తగూడెం గ్రామంలో ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి కోరంవారి గుంపు వరకు సుమారు రూ.25 లక్షల వ్యయంతో రహదారి మరమ్మతు పనులకు, అల్లేరుగూడెం–బర్లగూడెం వరకు రూ.2.26 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భట్టుపల్లి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి వడ్డెరగుంపు మీదుగా బుర్థరాం వరకు సుమారు రూ.2.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మండల పరిధిలోని గుట్టమల్లారం గ్రామపంచాయతీలో రూ.5కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు విప్ రేగా శంకుస్థాపన చేశారు. అలాగే ముత్యాలమ్మనగర్ గ్రామపంచాయతీలో ఐటీఐ కళాశాల ప్రాంగణంలో కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన శాఖ గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, సర్పంచ్‌లు కారం ముత్తయ్య, కొమరం జంపేశ్వరి, సొసైటీ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు ముత్యం బాబు, యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

పినపాక: మండలంలో గురువారం పర్యటించిన విప్ రేగా కాంతారావు తోగూడెం, వెంకట్రావుపేట, సింగిరెడ్డిపల్లి, జానంపేట గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం పాతిరెడ్డిపాలెం పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్‌కు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ రవి శేఖర్ వర్మ, నాయకులు సత్తిబాబు, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, ముక్కు నాసరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల కేంద్రంలో రైతువేదికలో గురువారం తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ వరప్రసాద్‌ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్రీడా సామగ్రి, 22 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, మహిళలకు బతుకమ్మ చీరలు ఎమ్మెల్యే రేగా కాంతారావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సూదిరెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ వీరభద్రం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, స్థానికులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మరోవైపు, మండల పరిధిలోని అమెర్ద గ్రామ సమీపంలోని మార్కెట్‌యార్డు గోదాం చుట్టూ బూర్గంపాడు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రూ.85 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు విప్ కాంతారావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బూర్గంపాడు మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నిర్మల, సర్పంచ్‌లు బండ్ల సీతమ్మ, కోడి కృష్ణవేణి, పాయం భద్రయ్య, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



బండిరేవు గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య

దుమ్ముగూడెం: కాంగ్రెస్ పార్టీతోనే ప్రతీ పేదవాడికి న్యాయం జరుగుతుందని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. గురువారం మండల పర్యటనలో భాగంగా చిన్నబండిరేవు గ్రామంలో ఆయన పర్యటించారు. పలు కుటుంబాల పరిస్థితులు, వారి బాధలు తెలుసుకుంటూ బాధిత కుటుంబాలకు భరోసానిచ్చారు. ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తుందని, అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో హామీలు అమలయ్యేలా కార్యచరణ రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు, ఎల్‌డీఎం కోఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లంక అబ్బులు, నాయకులు సోడి చలపతి, లంక శివ, జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా, కోడి చంటి, ఎలగొండ రాకేష్, గ్రామస్తులు గొల్లపూడి కొర్రయ్య, గంగరాం, డూప్పుల సత్యం, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే..

కరకగూడెం: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి, కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తదని ఆ పార్టీ టీపీసీసీ సభ్యులు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ చందా సంతోష్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేసారు. ఈ మేరకు ఆయన గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యలయంలో మండల స్థాయి బూత్ లెవల్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, నాయకులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంలతో సమీక్ష

అశ్వారావుపేటరూరల్: పాఠశాలల్లో విద్యార్థుల హాజరును ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో ఫొటో తీసి నమోదు చేయాలని ఎంఈఓ పెండెకంట్ల కృష్ణయ్య తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, సీఆర్‌పీలతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అల్పాహార పథకాన్ని అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం, యూడైస్, బడిబయట పిల్లల కార్యక్రమాలపై సూచనలు చేశారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, సీఆర్‌పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

కొలతలు ఖరారు

చండ్రుగొండ: మండలకేంద్రం చండ్రుగొండలో జూలూరుపాడు రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణానికి రోడ్డు భవనాల శాఖాధికారి (ఏఈ) కొలతలు ఖరారు చేశారు. రోడ్డుకు ఇరువైపులా 33 అడుగుల వెడల్పులో డ్రెయినేజీ నిర్మాణం చేయాల్సి ఉందని ఏఈ లఖ్మానాయక్ స్పష్టం చేశారు. గురువారం ఆయన ప్రజాప్రతినిధులు, స్థానికులతో మాట్లాడిన అనంతరం ఈ మేరకు వివరాలు వెల్లడించారు.

భట్టిని కలిసిన మాజీ ఎమ్మెల్యే

అశ్వారావుపేటరూరల్: సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు హైదారాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి.. నియోజవర్గంలో పార్టీ పరిస్థితి, ఆరు గ్యారెంటీ కార్డుల ప్రచార కార్యక్రమాల గురించి వివరించారు. పార్టీ నాయకులు జ్యేష్ఠ సత్యనారాయణ ఉన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

దుమ్ముగూడెం: మండలంలోని కాశీ నగరం పంచాయతీలో క్రీడా సామగ్రిని జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ గురువారం పంపిణీ చేశారు. క్రీడాకారులకు ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్ కిట్లు, 70 టీషర్టులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కనకదుర్గ, పంచాయి సెక్రెటరీ స్రవంతి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, గ్రామ యూత్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చర్లరూరల్: చర్ల ప్రాంతంలో సుమారు పది సంవత్సరాలకు పైగా గుర్ఖాగా పనిచేసి ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన బొహర రాజేందర్ బహదూర్ కుటుంబానికి చర్లకు చెందిన దాతలు గురువారం రూ.73 వేల ఆర్థిక సాయమందించారు. ఆపదలో ఉన్న తమను ఆదుకున్న చర్ల వాసులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి ఆంజనేయులు, బాబ్జి, చీమలమర్రి మురళి, చీమకుర్తి వీరభద్రం, బండి వేణు, దొడ్డి తాతారావు, అడ్డగర్ల తాతాజీ, శిరిపురపు శివ, ఆలం ఈశ్వర్, బోళ్ళ వినోద్, తేజ, సాయి చరణ్‌లు పాల్గొన్నారు.

నిత్యావసరాల వితరణ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ఏఎమ్‌సీ కాలనీకి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వితరణ అందించారు. ఫౌండేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి ఆధ్వర్యంలో సభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఏసు కుటుంబానికి పరామర్శించి 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. దీంతోపాటు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి



తొలగించిన పత్తిమొక్కలను పరిశీలిస్తున్న అన్నవరపు కనకయ్య

ములకలపల్లి: పోడు భూముల్లో సాగు చేస్తున్న పత్తిపంటను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బాధిత రైతులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాధారం బీట్ పరిధిలోని పంటచేలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దొడ్డిదారిన పీకేసి, నాశనం చేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, ఊకంటి రవికుమార్, బూరం నాగబాబు, రాములు, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

పోడుపత్తిని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. గురువారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేను కలిసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు కోరారు.

బకాయి వేతనాలు చెల్లించాలి



ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, ఔట్ సోర్సింగ్ వర్కర్లు

భద్రాచలంఅర్బన్: గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ వర్కర్ల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన 18 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐటీడీఏ పీఓకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు, హీరాలాల్, తెలంగాణ గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జలంధర్, స్వరూప, రామ తిరుపతమ్మ, జయ, జోడే లక్ష్మి, రాజేష్, పద్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్



అంబేద్కర్ సెంటర్‌లో వెలగని ట్రాఫిక్ సిగ్నళ్లు, అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాలు

భద్రాచలంఅర్బన్: ట్రాఫిక్ సిగ్నల్స్ గడిచిన కొన్ని రోజులుగా భద్రాచలం పట్టణంలో పనిచేయడం లేదు. దీంతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రాష్ట్రాలకు మధ్యలో ఉన్న భద్రాచలానికి నిత్యం వాహనాలతో రద్దీగా ఎక్కువగానే ఉంటుంది.

ఈ నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన చౌరస్తాగా ఉన్న అంబేద్కర్ సెంటర్ వద్ద సిగ్నల్ వ్యవస్థ సక్రమంగా లేకుండాపోయింది. ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయకపోవడం, ఒకవేళ పనిచేసిన నిత్యం ఒక్కటే రంగు సిగ్నల్ వెలుగుతుండడంపై పట్టణవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సిగ్నళ్లు సరిగా లేకపోవడానికి తోడు ట్రాఫిక్ పోలీసుల ఫొటోలు తప్పించుకునేందుకు వాహనదారులు వేగంగా వెళుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత స్పందించి ట్రాఫిక్ సిగ్నల్స్‌కు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, పాదాచారులు, స్థానికులు కోరుతున్నారు.

వన్యప్రాణుల రక్షణ వారోత్సవాలు



గొత్తికోయలతో మాట్లాడుతున్న అటవీశాఖ అధికారులు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం రేంజ్ పరిధిలోని గొత్తికోయ గిరిజన గ్రామం కొండవాయిలో రేంజర్ కనకమ్మ ఆధ్వర్యంలో గురువారం వన్యప్రాణులు రక్షణ వారోత్సవాలు నిర్వహించారు.

గొత్తికోయలతో సమావేశం ఏర్పాటు చేసి అడవి ప్రాంతంలో ఉన్న వన్యప్రాణులను వేటాడవద్దని, అది చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు. అడవి పందులను చంపవొద్దన్నారు. గ్రామంలోకి నీటి కోసం వన్యప్రాణులు వస్తే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల ఎఫ్ఎస్ఓఎల్ నంద, బోధనపల్లి ఎఫ్ఎస్ఓ సృజన్ కుమార్, దేవరపల్లి డీఆర్ఓ అనార్కలి, దుమ్ముగూడెం అటవీ శాఖ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



బీటీ రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

ములకలపల్లి: తెలంగాణా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించి, మరోమారు తమను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలపరిదిలోని ములకలపల్లి, ముత్యాలంపాడు, కుమ్మరిపాడు గ్రామశివార్లో నిర్మించనున్న వంతెనలు, పలుగ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ, సీసీ రోడ్లను ప్రారంభించారు. ములకలపల్లి రైతువేదికలో కల్యాణలక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరెలను లబ్ధిదారులకు అందజేశారు. పూసుగూడెంలో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, తహసీల్దార్ పుల్లారావు, ఎంపీడీఓ శ్రీను, పామర్తి వెంకటేశ్వరరావు, పుష్పాల చందర్‌రావు, కొండవీటి రాజారావు, పాలకుర్తి ప్రసాద్, తాటి ప్రవీణ్, నందు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

దమ్మపేట: మండల కేంద్రంలోని దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం బతుకమ్మ చీరలు, 58 జీఓ భూపట్టాలను, స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు దారా యుగంధర్, వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీఓ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మహిళలకు బతుకమ్మ చీరలను, క్రీడాకారులకు క్రీడా కిట్లను గురువారం పంపిణీ చేశారు. స్థానిక రైతువేదిక ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వీటిని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నార్లపాటి సుమతి, జిల్లా స్పోర్ట్స్ అధికారి పరంధామరెడ్డి, జెడ్పీటీసీలు వరలక్ష్మి, వెంకటేశ్వరావు, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర, బీఆర్ఎస్ నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, సంపూర్ణ, యూఎస్ ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ



చేప పిల్లలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, అధికారులు

దుమ్ముగూడెం: మత్స్యశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని 120 చెరువులకు 16,31,400 చేపపిల్లలు మంజూరు కాగా గురువారం 60 చెరువులకు జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేపల పెంపకంతో ఆర్థిక లాభం పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ముత్యాల రావు, సర్పంచ్ మట్ట వెంకటేశ్వరావు, మత్స్య శాఖ ఉపాధ్యక్షుడు యంబటి అర్జున్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, అధికార ప్రతినిధి ఎండి.జాని పాషా, నాయకులు అల్లాడి వెంకటేష్, జిలకర గంగరాజు, కొత్తూరు సీతారామారావు, రబ్బానీ, కెల్లా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

మణుగూరురూరల్: మండల పరిధిలోని పగిడేరు, రామానుజవరం గ్రామపంచాయతీలకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, జెడ్పీటీసీ పోశం నర్సింహారావులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద ఆడబిడ్డల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాటి సావిత్రి, పీఏసీఎస్ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, ఆర్ఐ రాంమూర్తి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యం బాబు, ఉపసర్పంచులు దామల్ల దయాకర్, ప్రభుదాస్, సొసైటీ డైరెక్టర్ పప్పుల ప్రసాద్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ సమావేశం

దమ్మపేట: మండల కేంద్రంలోని తహసీల్ ఎదుట అంగన్‌వాడీల విజయోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. గురువారం అంగన్‌వాడీ జేఏసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ సభకు హాజరైన సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమైక్య పోరాటం వలననే ఐఆర్, గ్రాట్యూటీలను ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో పిట్టల అర్జున్, యార్లగడ్డ భాస్కరరావు, దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, సోయం సూరమ్మ, పద్మ, రాణి, జ్యోతి, జయ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

అశ్వారావుపేటరూరల్: బదిలీలపై వెళ్తున్న ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. మండలంలోని ఆసుపాక గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన ప్రధానోపాధ్యాయుడు ఎం.కృష్ణారావు, రవి, బాలాజీలు ఇటీవలే జరిగిన బదిలీల్లో ఇతర పాఠశాలలకు వెళ్లారు. ఆయా ఉపాధ్యాయులను స్థానిక సర్పంచ్ కుససోతు లింగయ్య, ఎస్ఎంసీ కమిటీ బాధ్యులు బైగాని రాము, వీర్నాల నాగేంద్ర రావు, గ్రామస్తులు సన్మానించారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని నిరుపేద గిరిజనులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తవరపు జానకిరామ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో ఇళ్లు లేని నిరుపేద గిరిజనులతో కలిసి భద్రాచలం ఐటీడీఏ పీఓకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొమరం భద్రమ్మ, కాక సమ్మక్క, కోడి నాగమణి, కోడి కృష్ణకుమారి, బోడిక పద్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి

బూర్గంపాడు: పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో పీహెచ్‌సీని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ డివిజన్ నాయకుడు పున్నంచంద్ డిమాండ్ చేశారు. గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో 30 వేలమంది జనాభా ఉన్న సారపాకలో ప్రజలకు కనీస వైద్యసేవలు అందే పరిస్థితులు లేవని తెలిపారు. జనాభాను ప్రతిపాదికన సారపాకలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉదన్నారు. వైద్యారోగ్యశాఖ అధికారులు సారపాకలో పీహెచ్‌సీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

వైద్య శిబిరం

చర్లరూరల్: మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన పూసుగుప్ప గ్రామంలో గురువారం చర్ల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 160 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జ్వరాలు ఉన్నవారికి అక్కడే వైద్య చికిత్స అందించారు. శిబిరంలో వైద్య సిబ్బంది రామ్ ప్రసాద్, నరసింహారావు, శిరీష, రమ్య, గీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



మణుగూరురూరల్: మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకుడు లక్ష్మీనారాయణ

భద్రాచలంఅర్బన్: మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, పెంచిన వేతనంతో పాటు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం చెవిలో పువ్వు పెట్టుకుని వినూత్న పద్ధతిలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం సమ్మెను సీఐటీయూ పట్టణ కోకన్వీనర్ మర్లపాటి రేణుక ప్రారంభించి మాట్లాడారు. యూనియన్ సభ్యులు ఎర్రం శెట్టి సత్యవతి, సరోజినీ, పాప, సుధా, నాగమణి, విజయ, కృష్ణవేణి, సిహెచ్.దమయంతి, ఝాన్సీ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. మధ్యాహ్న భోజన వర్కర్లు చేపట్టి సమ్మె కొనసాగింది. గురువారం సమ్మె శిబిరాన్ని ఏఐటీయూసీ నాయకులు సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు ఆర్.లక్ష్మీనారాయణ మాట్లాడగా.. సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, సోందె కుటుంబరావు పాల్గొన్నారు.